# శ్రీరామ ఉత్తర తపనీయ ఉపనిషత్తు

– ఆచార్య రాణి సదాశివ మూర్తి

**ఉపోద్ఘాతము :**

శ్రీ రామతాపిన్యుపషత్ కే రామ తపనీయ ఉపనిషత్, రామతపనియోపనిషత్ అని కూడా వ్యవహారము. ఇది అథర్వవేదానికి అనుబంధంగా ఉన్న 31 ఉపనిషత్తులలో ఒకటైన వైష్ణవ ఉపనిషత్తు. ఇది రెండు భాగాలుగా ఉంది, తొలి భాగం రామ పూర్వ తపనీయ ఉపనిషత్ అని మరియు తరువాతి భాగం రామ ఉత్తర తపనీయ ఉపనిషత్ అని పిలువబడుతుంది, రాముడిని ఆత్మ లేక బ్రహ్మము (పరమ సత్యస్వరూపము) అని ప్రతిపాదిస్తుంది ఈ ఉపనిషత్తు. ప్రణవసహితంగా రామ శబ్దము పరబ్రహ్మ వాచకము అని ఈ ఉపనిషత్తు ఉద్దేశ్యము.

వారణాసిలో శివుడు రామ మంత్రాన్ని జపించాడు. అందుకు సంతోషించిన శ్రీరాముడు శంకర భగవానునితో ఇలా చెప్పాడు:

1. ఈ ఆలయంలో (నగరంలో) ఎవరైతే నన్ను భక్తితో పూజిస్తారో వారికి బ్రహ్మ హతి (బ్రాహ్మణుని చంపడం) వంటి పాపాలను పోగొట్టడానికి నేను సహాయం చేస్తాను. వారిలో మీ నుండి లేదా బ్రహ్మ లేదా అతని శిష్య శ్రేణి నుండి ఆరు అక్షరాల మంత్రం (రామ రామాయ నమః) పొందిన వారు మంత్రంపై పాండిత్యంతో జీవిస్తారు లేదా మోక్షాన్ని పొందుతారు. మరణ సమయంలో వారి చెవుల్లో ఈ మంత్రాన్ని చెబితే వారికి మోక్షం కలుగుతుంది.

2. అప్పుడు బ్రహ్మ తన మనస్సులో ఆ మహావిష్ణువును గూర్చి ఆలోచించాడు, ఈ జగత్తుకు ఆధారమైనవాడు, ఆ నారాయణుడు ఎవరు, ఎటువంటి లోటుపాట్లు లేనివాడు మరియు ఆ పరమేశ్వరుడు ఎవరు, పరబ్రహ్మ స్వరూపుడు మరియు పూర్ణుడు ఎవరు. పూర్తి ఆనందంతో మరియు ఈ క్రింది విధంగా అతనిని పూజించారు:

ఓం! రామచంద్రుడే నిజముగా భగవంతుడు. అతను 'అద్భుతమైన ఆనందం యొక్క ద్వంద్వ ఆత్మ'. భూలోకంలో, భువర్లోకంలో, సువర్లోకంలో నేను అతనికి పదే పదే నమస్కరిస్తున్నాను. 3.1

అవిముక్తమే (ఎక్కడ సర్వము వదలబడిన మోక్షస్థానమో అదే) కురుక్షేత్రము, దేవతలకు దేవ యజ్ఞములకు నిలయము, సర్వ భూతములకు బ్రహ్మ సదనము. అక్కడే జీవులకు ప్రాణముల ఊర్ధ్వ ప్రయాణమునందు రుద్రుడు తారక బ్రహ్మ మంత్రము చెప్పును. దాని సోమరస ఆస్వాదనచే అమృతులు అయి మోక్షము పొందుదురు. కావున అవిముక్తమునే నిరంతరము సేవించవలెను.

**"రాం రామాయ నమః"** అను శ్రీరామ మంత్రరాజము యొక్క మహత్యము చెప్పబడెను. మంత్రములందు ఈ షడక్షర మంత్రము అనాయాస ఫలమును ఇచ్చునది. ఎవడు ఈ శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజమును (రాం రామాయ నమః) నిత్యము అధ్యయనము చేయునో అతని పూర్వీకులు పది తరములవారు, అతని తరువాత పది తరములవారు పవిత్రము అగుదురు. అతడు ఉన్న సమాజము పవిత్రమగును.

తరింపచేయునది అగుటచే తారకము అయినది, ఆ రామ తారకమే బ్రహ్మత్వము అనుభవింపచేయును. తల్లి గర్భములో పడుట వలన, జన్మించుట వలన, ముసలితనము వలన, మృత్యువు వలన, సంసారము వలన కలుగు మహత్తరమైన భయముల నుండి బాగుగా తరింపచేయును.

అకార అక్షర సంభూతుడు సౌమిత్రి (లక్ష్మణుడు), అతడే జాగృత్ అవస్థ అభిమానియైన విశ్వభావనుడు (విశ్వుడు). ఉకార అక్షర సంభూతుడు శత్రుఘ్నుడు, అతడే స్వప్న అవస్థ అభిమానియైన తైజసాత్మకుడు (తైజసుడు). మకార అక్షర సంభవుడు భరతుడు, అతడే సుషుప్త అవస్థ అభిమానియైన ప్రాజ్ఞాత్మకుడు (ప్రాజ్ఞుడు). అర్ధమాత్రాత్మకుడైన రాముడు బ్రహ్మానంద ఏక విగ్రహుడు. అనగా మూడు అవస్థలలో

ఏకమై ఉన్న తురీయ చైతన్యాత్మయే రాముడు. అవస్థాత్రయ అతీతుడు రాముడు. ఓంకార స్వరూపుడు. సర్వమూ తానే అయినవాడు.

సాక్షియైన శ్రీరామ సాన్నిధ్య వశములో జగత్తుకు ఆధార కారిణీ, సర్వ దేహధారుల ఉత్పత్తి, స్థితి, సంహార కారిణీ అయిన ఆ సీత జ్ఞేయ (తెలియబడునదంతా) రూపముగా, మూలప్రకృతికి సంజ్ఞగా (రాముని సమక్షములో) ఉన్నది. (అప్రకటితమైన) ప్రణవ తత్త్వమునకు (ప్రకటితమైన) ప్రకృతి సీత అని బ్రహ్మావాదులు చెప్పెదరు.

ఏది అనంత, అవ్యక్త, ఆత్మయో అది అవిముక్తమునందే ప్రతిష్ఠితమై ఉన్నది. అవిముక్తము వరణ మఱియు నాసి మధ్యన ప్రతిష్ఠితమై ఉన్నది. జన్మ జన్మలలో చేసిన సర్వ దోషములను వారింపచేయునది కావున అది వరణా అయినది. ఇంద్రియములచేత చేసిన సర్వ పాపములను నశింపచేయునది కావున అది నాసీ అయినది. భ్రూమధ్యము మఱియు నాసికము యొక్క సంధి దాని (అవిముక్త) స్థానము. అది ద్యులోకము మఱియు పరలోకమునకు సంధి స్థానమై ఉన్నది. ఈ రెండిటి సంధిని సంధ్యా దేవతగా బ్రహ్మవిదులు ఉపాసించెదరు. ఆ అవిముక్త ఉపాసనచే బ్రహ్మజ్ఞానము పొందెదరు. భౌతిక సంజ్ఞగా అవిముక్తమునకు భౌతికమైన కాశీ / వారణాసి క్షేత్రమును సూచించబడినది.

శ్రీరాముని అనుగ్రహమును పొందుటకు  అనేక మంత్రములు ఈ ఉపనిషత్తులో బ్రహ్మచే చెప్పబడెను. ఆద్యుడైన దైవమును (శ్రీరాముని) ఎవడు నిత్యము ఈ మంత్రములతో స్తుతించునో, అతడు తన స్వరూపముగానే దైవమును (శ్రీరాముని) దర్శించును. "నేనే సర్వుల అంతర రాముడను!" అని అమృతత్వము పొందును.

అథర్వవేదంలో ఉన్న రామ తపనీయ ఉపనిషత్తు ఇక్కడ ముగిసింది.

స్వస్తి

# రామోత్తరతాపిన్యుపనిషత్

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ॥
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ రామోత్తరతాపిన్యుపనిషత్ ప్రారంభః**

ఓం బృహస్పతిరువాచ యాజ్ఞవల్క్యం। యదను కురుక్షేత్రం
దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం
బ్రహ్మసదనమవిముక్తం వై కురుక్షేత్రం దేవానాం దేవయజనం
సర్వేషాం భూతానాం బ్రహ్మసదనం । తస్మాద్యత్ర క్వచన
గచ్ఛతి తదేవ మన్యేతేతీదం వై కురుక్షేత్రం దేవానాం
దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదనం ।
అత్ర హి జంతోః ప్రాణేషూత్క్రమమాణేషు రుద్రస్తారకం
బ్రహ్మ వ్యాచష్టే యేనాసావమృతీభూత్వా మోక్షీ భవతి ।
తస్మాదవిముక్తమేవ నిషేవేత । అవిముక్తం న విముంచేత్ ।
ఏవమేవైతద్యాజ్ఞవల్క్యః ॥ ॥ 1 ॥

అథ హైనం భారద్వాజః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం కిం
తారకం కిం తారయతీతి । స హోవాచ యాజ్ఞవల్క్యస్తారకం
దీర్ఘానలం బిందుపూర్వకం దీర్ఘానలం పునర్మాయాం
నమశ్చంద్రాయ నమో భద్రాయ నమ ఇత్యేతద్బ్రహ్మాత్మికాః
సచ్చిదానందాఖ్యా ఇత్యుపాసితవ్యం । అకారః ప్రథమాక్షరో

భవతి। ఉకారో ద్వితీయాక్షరో భవతి । మకారస్తృతీయాక్షరో
భవతి। అర్ధమాత్రశ్చతుర్థాక్షరో భవతి । బిందుః పంచమాక్షరో
భవతి। నాదః షష్ఠాక్షరో భవతి । తారకత్వాత్తారకో భవతి ।
తదేవ తారకం బ్రహ్మత్వం విద్ధి।
తదేవోపాసితవ్యమితి జ్ఞేయం।
గర్భజన్మ జరామరణ సంసారమహద్భయాత్సంతారయతీతి।
తస్మాదుచ్యతే షడక్షరం తారకమితి। య ఏతత్తారకం బ్రహ్మ
బ్రాహ్మణో నిత్యమధీతే । స పాప్మానం తరతి । స మృత్యుం తరతి ।
స బ్రహ్మహత్యాం తరతి। స భ్రూణహత్యాం తరతి। స సంసారం తరతి ।
స సర్వం తరతి । సోఽవిముక్తమాశ్రితో భవతి । స మహాన్భవతి ।
సోఽమృతత్వం చ గచ్ఛతి ॥ ॥ 2 ॥

**అత్రైతే శ్లోకా భవంతి**

అకారక్షరసంభూతః సౌమిత్రిర్విశ్వభావనః ।
ఉకారాక్షరసంభూతః శత్రుఘ్నస్తైజసాత్మకః ॥ ॥ 1 ॥

ప్రాజ్ఞాత్మకస్తు భరతో మకారాక్షరసంభవః ।
అర్ధమాత్రాత్మకో రామో బ్రహ్మానందైకవిగ్రహః ॥ ॥ 2 ॥

శ్రీరామసాంనిధ్యవశా జ్జగదాధారకారిణీ ।
ఉత్పత్తిస్థితి సంహారకారిణీ సర్వదేహినాం ॥ ॥ 3 ॥

సా సీతా భవతి జ్ఞేయా మూలప్రకృతిసంజ్ఞితా ।
ప్రణవత్వాత్ప్రకృతిరితి వదంతి బ్రహ్మావాదినః ॥ ॥ 4 ॥

ఓమిత్యేతదక్షరమిదం సర్వం తస్యోపవ్యాఖ్యానం
భూతం భవ్యం భవిష్యదితి సర్వమోంకార ఏవ ।
యచ్చాన్యత్త్రికాలాతీతం తదప్యోంకార ఏవ । సర్వం
హ్యేతద్బ్రహ్మ । అయమాత్మా బ్రహ్మ సోఽయమాత్మా
చతుష్పాజ్జాగరితస్థానో బహిః ప్రజ్ఞః సప్తాంగ
ఏకోనవింశతిముఖః స్థూలభుగ్వైశ్వానరః
ప్రథమః పాదః ॥ స్వప్నస్థానోఽన్తః ప్రజ్ఞః
సప్తాంగ ఏకోనవింశతిముఖః ప్రవివిక్తభుక్ తైజసో
ద్వితీయః పాదః। యత్ర సుప్తో న కంచన కామం
కామయతే న కంచన స్వప్నం పశ్యతి తత్సుషుప్తం ।
సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవానందమయో
హ్యానందభుక్ చేతో ముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః ।
ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽన్తర్యామ్యేష
యోనిః సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానాం ।
నాంతః ప్రజ్ఞం న బహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం
న ప్రజ్ఞం నాప్రజ్ఞం న ప్రజ్ఞానఘనమదృశ్య
మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య
మేకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం
శివమద్వైతం చతుర్థం మన్యంతే। స ఆత్మా స విజ్ఞేయః
సదోజ్జ్వలోఽవిద్యా తత్కార్యహీనః స్వాత్మబంధహరః సర్వదా
ద్వైతరహిత ఆనందరూపః సర్వాధిష్ఠానసన్మాత్రో
నిరస్తావిద్యాతమో మోహోఽహమేవేతి సంభావ్యాహమిత్యోం త
త్సద్యత్పరంబ్రహ్మ రామచంద్రశ్చిదాత్మకః।

సోఽహమోంతద్రామభద్రపరంజ్యోతీరసోఽహమోమిత్యా
త్మానమాదాయ మనసా బ్రహ్మణైకీ కుర్యాత్॥
సదా రామోఽహమస్మీతి తత్త్వతః ప్రవదంతి యే ।
న తే సంసారిణో నూనం రామ ఏవ న సంశయః ॥
ఇత్యుపనిషత్ ॥ య ఏవం వేద స ముక్తో భవతీతి యాజ్ఞవల్క్యః ॥
**అథ హైనమత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం య**
ఏషోఽనంతోఽవ్యక్తపరిపూర్ణానందైకచిదాత్మా
తం కథమహం విజానీయామితి । స హోవాచ యాజ్ఞవల్క్యః ।
సోఽవిముక్త ఉపాస్యోఽయం । ఏషోఽనంతోఽవ్యక్త ఆత్మా
సోఽవిముక్తే ప్రతిష్ఠిత ఇతి । సోఽవిముక్తః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి ।
వరణాయాం నాస్యాం చ మధ్యే ప్రతిష్ఠిత ఇతి ॥
కా వై వరణా కా చ నాసీతి । జన్మాంతరకృతాన్సర్వా
న్దోషాన్వారయతీతి తేన వరణా భవతీతి ।
సర్వానింద్రియకృతాన్పాపాన్నాశయతీతి తేన నాసీ భవతీతి ।
కతమచ్చాస్య స్థానం భవతీతి । భ్రువోర్ఘ్రాణస్య చ
యః సంధిః స ఏష ద్యౌర్లోకస్య పరస్య చ సంధిర్భవతీతి ।
ఏతద్వై సంధిం సంధ్యాం బ్రహ్మవిద ఉపాసత ఇతి ॥
సోఽవిముక్త ఉపాస్య ఇతి । సోఽవిముక్తం జ్ఞానమాచష్టే యో
వా ఏతదేవం వేద ॥ అథ తం ప్రత్యువాచ ।
శ్రీరామస్య మనుం కాశ్యాం జజాప వృషభధ్వజః ।
మన్వంతరసహస్రైస్తు జపహోమార్చనాదిభిః ॥ ॥ 1 ॥

తతః ప్రసన్నో భగవాంఛ్రీరామః ప్రాహ శంకరం ।
వృణీశ్వ యదభీష్టం తద్దాస్యామి పరమేశ్వర ॥ ॥ 2 ॥

అథ సచ్చిదానందాత్మానం శ్రీరామమీశ్వరః పప్రచ్ఛ ।
మణికర్ణ్యాం మమ క్షేత్రే గంగాయాం వా తటే పునః ।
మ్రియేత దేహీ తజ్జంతోర్ముక్తిర్నాఽతో వరాంతరం ॥ ॥ 3 ॥

## ఇత్యుపనిషత్

**అథ స హోవాచ శ్రీరామః**

క్షేత్రేఽస్మింస్తవ దేవేశ యత్ర కుత్రాపి వా మృతాః ।
కృమికీటాదయోఽప్యాశు ముక్తాః సంతు న చాన్యథా ॥ ॥ 4 ॥
అవిముక్తే తవ క్షేత్రే సర్వేషాం ముక్తిసిద్ధయే ।
అహం సంనిహితస్తత్ర పాషాణప్రతిమాదిషు ॥ ॥ 5 ॥
క్షేత్రేఽస్మిన్యోఽర్చయేద్భక్త్యా మంత్రేణానేన మాం శివ ।
బ్రహ్మహత్యాదిపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥ ॥ 6 ॥
త్వత్తో వా బ్రహ్మణో వాపి యే లభంతే షడక్షరం ।
జీవంతో మంత్రసిద్ధాః స్యుర్ముక్తా మాం ప్రాప్నువంతి తే ॥ 7 ॥
ముమూర్షోర్దక్షిణే కర్ణే యస్య కస్యాపి వా స్వయం ।
ఉపదేక్ష్యసి మన్మంత్రం స ముక్తో భవితా శివ॥ ॥ 8 ॥

## ఇతి శ్రీరామచంద్రేణోక్తం

**అథ హైనం భారద్వాజో**

యాజ్ఞవల్క్యమువాచాథ కైర్మంత్రైః స్తుతః శ్రీరామచంద్రః
ప్రీతో భవతి । స్వాత్మానం దర్శయతి తాన్నో బ్రూహి భగవన్నితి ।
స హోవాచ యాజ్ఞవల్క్యః ॥ పూర్వం సత్యలోకే శ్రీరామచంద్రేణైవం
శిక్షితో బ్రహ్మా పునరేతయా గాథయా నమస్కరోతి ॥
విశ్వరూపధరం విష్ణుం నారాయణమనామయం ।

పూర్ణానందైకవిజ్ఞానం పరం బ్రహ్మస్వరూపిణం ॥
మనసా సంస్మరన్బ్రహ్మా తుష్టావ పరమేశ్వరం ।
ఓం యో హ వై శ్రీరామచంద్రః స భగవానద్వైతపరమానంద
ఆత్మా యత్పరం బ్రహ్మ భూర్భువః సువస్తస్మై వై నమో నమః ॥ 1 ॥
యథా ప్రథమమంత్రోక్తా వాద్యంతౌ తథా
సర్వమంత్రేషు జ్ఞాతవ్యో యశ్చాఖండైకరసాత్మా ॥ 2 ॥
యచ్చ బ్రహ్మానందామృతం ॥ 3 ॥
యత్తారకం బ్రహ్మ ॥ 4 ॥
యో బ్రహ్మా విష్ణుర్మహేశ్వరో యః సర్వదేవాత్మా ॥ 5 ॥
యే సర్వే వేదాః సాంగాః సశాఖాః సేతిహాసపురాణాః ॥ 6 ॥
యో జీవాంతరాత్మా ॥ 7 ॥
యః సర్వభూతాంతరాత్మా ॥ 8 ॥
యే దేవాసురమనుష్యాదిభావాః ॥ 9 ॥
యే మత్స్యకూర్మాద్యవతారాః ॥ 10 ॥
యోఽన్తఃకరణచతుష్టయాత్మా ॥ 11 ॥
యశ్చ ప్రాణః ॥ 12 ॥
యశ్చ యమః ॥ 13 ॥
యశ్చాంతకః ॥ 14 ॥
యశ్చ మృత్యుః ॥ 15 ॥
యచ్చామృతం ॥ 16 ॥

యాని చ పంచమహాభూతాని ॥ 17 ॥

యః స్థావరజంగమాత్మా ॥ 18 ॥

యే పంచాగ్నయః ॥ 19 ॥

యాః సప్త మహావ్యాహృతయః ॥ 20 ॥

యా విద్యా ॥ 21 ॥

యా సరస్వతీ ॥ 22 ॥

యా లక్ష్మీః ॥ 23 ॥

యా గౌరీ ॥ 24 ॥

యా జానకీ ॥ 25 ॥

యచ్చ త్రైలోక్యం ॥ 26 ॥

యః సూర్యః ॥ 27 ॥

యః సోమః ॥ 28 ॥

యాని చ నక్షత్రాణి ॥ 29 ॥

యే చ నవ గ్రహాః ॥ 30 ॥

యే చాష్టౌ లోకపాలాః ॥ 31 ॥

యే చాష్టౌ వసవః ॥ 32 ॥

యే చైకాదశ రుద్రాః ॥ 33 ॥

యే చ ద్వదిశాదిత్యాః ॥ 34 ॥

యచ్చ భూతం భవ్యం భవిష్యత్ ॥ 35 ॥

యద్బ్రహ్మాండస్య బహిర్వ్యాప్తం ॥ 36 ॥

యో హిరణ్యగర్భః ॥ 37 ॥

యా ప్రకృతిః ॥ 38 ॥

యశ్చోంకారః ॥ 39 ॥

యాశ్చతస్రోఽర్ధమాత్రాః ॥ 40 ॥

యః పరమపురుషః ॥ 41 ॥

యశ్చ మహేశ్వరః ॥ 42 ॥

యశ్చ మహాదేవః ॥ 43 ॥

య ఓం నమో భగవతే వాసుదేవాయ ॥ 44 ॥

యో మహావిష్ణుః ॥ 45 ॥

యః పరమాత్మా ॥ 46 ॥

యో విజ్ఞానాత్మా ॥ 47 ॥

ఓం యో హ వై శ్రీరామచంద్రః స భగవానద్వైతపరమానంద ఆత్మా ।
యః సచ్చిదానందాద్వైతైకచిదాత్మా భూర్భువః సువస్తస్మై
వై నమో నమః ॥ ఇతి తాన్బ్రహ్మాబ్రవీత్ । సప్తచత్వారింశన్మంత్రైర్నిత్యం
దేవం స్తువధ్వం । తతో దేవః ప్రీతో భవతి । స్వాత్మానం దర్శయతి ।
తస్మాద్య ఏతైర్మంత్రైర్నిత్యం దేవం స్తౌతి స దేవం పశ్యతి ।
సోఽమృతత్వం గచ్ఛతీతి మహోపనిషత్ ॥ ॥ 5 ॥

**అథ హైనం భారద్వాజో యాజ్ఞవల్క్యముపసమేత్యోవాచ**

శ్రీరామమంత్రరాజస్య మాహాత్మ్యమనుబ్రూహీతి । స హోవాచ యాజ్ఞవల్క్యః ।
స్వప్రకాశః పరంజ్యోతిః స్వానుభూత్యైకచిన్మయః ।
తదేవ రామచంద్రస్య మనోరాద్యక్షరః స్మృతః ॥ ॥ 1 ॥

అఖండైకరసానందస్తారకబ్రహ్మవాచకః ।
రామాయేతి సువిజ్ఞేయః సత్యానందచిదాత్మకః ॥ ॥ 2 ॥

నమఃపదం సువిజ్ఞేయం పూర్ణానందైకకారణం ।
సదా నమంతి హృదయే సర్వే దేవా ముముక్షవః ॥ 3 ॥

య ఏవం మంత్రరాజం శ్రీరామచంద్రషడక్షరం నిత్యమధీతే ।
సోఽగ్నిపూతో భవతి । స వాయుపూతో భవతి । స ఆదిత్యపూతో భవతి ।
స సోమపూతో భవతి । స బ్రహ్మపూతో భవతి । స విష్ణుపూతో భవతి ।
స రుద్రపూతో భవతి । సర్వైర్దేవైర్జ్ఞాతో భవతి । సర్వక్రతుభిరిష్టవాన్భవతి ।
తేనేతిహాసపురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి ।
శ్రీరామచంద్రమనుస్మరణేన గాయత్ర్యః శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి ।
ప్రణవానామయుతకోటిజపా భవంతి । దశ పూర్వాందశోత్తరాన్పునాతి ।
స పంక్తిపావనో భవతి । స మహాన్భవతి । సోఽమృతత్వం చ గచ్ఛతి ॥

**అత్రైతే శ్లోకా భవంతి**

గాణపత్యేషు శైవేషు శాక్తసౌరేష్వభీష్టదః ।
వైష్ణవేష్వపి సర్వేషు రామమంత్రః ఫలాధికః ॥ ॥ 4 ॥

గాణపత్యాది మంత్రేషు కోటికోటిగుణాధికః ।
మంత్రస్తేష్వప్యనాయాసఫలదోఽయం షడక్షరః ॥ ॥ 5 ॥
షడక్షరోఽయం మంత్రః స్యాత్సర్వాఘౌఘనివారణః ।
మంత్రరాజ ఇతి ప్రోక్తః సర్వేషాముత్తమోత్తమః ॥ ॥ 6 ॥

కృతం దినే యద్దురితం పక్షమాసర్తువర్షజం ।
సర్వం దహతి నిఃశేషం తూలరాశిమివానలః ॥ ॥ 7 ॥

బ్రహ్మహత్యాసహస్రాణి జ్ఞానాజ్ఞానకృతాని చ ।
స్వర్ణస్తేయ సురాపాన గురుతల్పాయుతాని చ ॥ ॥ 8 ॥

కోటికోటిసహస్రాణి ఉపపాతకజాన్యపి ।
సర్వాణ్యపి ప్రణశ్యంతి రామమంత్రానుకీర్తనాత్ ॥ ॥ 9 ॥

భూతప్రేత పిశాచాద్యాః కూష్మాండ బ్రహ్మరాక్షసాః ।
దూరాదేవ ప్రధావంతి రామమంత్రప్రభావతః ॥ ॥ 10 ॥

ఐహలౌకికమైశ్వర్యం స్వర్గాద్యం పారలౌకికం ।
కైవల్యం భగవత్త్వం చ మంత్రోఽయం సాధయిష్యతి ॥ ॥ 11 ॥

గ్రామ్యారణ్య పశుఘ్నత్వం సంచితం దురుతం చ యత్ ।
మద్యపానేన యత్పాపం తదప్యాశు వినాశయేత్ ॥ ॥ 12 ॥

అభక్ష్యభఖక్షణోత్పన్నం మిథ్యాజ్ఞానసముద్భవం ।
సర్వం విలీయతే రామమంత్రస్యాస్యైవ కీర్తనాత్ ॥ ॥ 13 ॥

శ్రోత్రియస్వర్ణహరణాద్యచ్చ పాపముపస్థితం ।
రత్నాదేశ్చాపహారేణ తదప్యాశు వినాశయేత్ ॥ ॥ 14 ॥

బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం శూద్రం హత్వా చ కిల్బిషం ।
సంచినోతి నరో మోహాద్యద్యత్తదపి నాశయేత్ ॥ ॥ 15 ॥

గత్వాపి మాతరం మోహాదగమ్యాశ్చైవ యోషితః ।
ఉపాస్యానేన మంత్రేణ రామస్తదపి నాశయేత్ ॥ ॥ 16 ॥

మహాపాతక పాపిష్ఠసంగత్యా సంచితం చ యత్ ।
నాశయేత్తత్కథాలాప శయనాసనభోజనైః ॥ ॥ 17 ॥

పితృ మాతృవధోత్పన్నం బుద్ధిపూర్వమఘం చ యత్ ।
తదనుష్ఠానమాత్రేణ సర్వమేతద్విలీయతే ॥ ॥ 18 ॥

యత్రప్రయాగాది తీర్థోక్తప్రాయశ్చిత్త శతైరపి ।
నైవాపనోద్యతే పాపం తదప్యాశు వినాశయేత్ ॥ ॥ 19 ॥

పుణ్యక్షేత్రేషు సర్వేషు కురుక్షేత్రాదిషు స్వయం ।
బుద్ధిపూర్వమఘం కృత్వా తదప్యాశువినాశయేత్ ॥ ॥ 20 ॥

కృచ్ఛ్రైస్తప్తపరాకాద్యైర్నానాచాంద్రాయణైరపి ।
పాపం చ నాపనోద్యం యత్తదప్యాశు వినాశయేత్ ॥ ॥ 21 ॥

ఆత్మతుల్య సువర్ణాది దానైర్బహువిధైరపి ।
కించిదప్యపరిక్షీణం తదప్యాశు వినాశయేత్ ॥ ॥ 22 ॥

అవస్థాత్రి తయేష్వేవ బుద్ధిపూర్వమఘం చ యత్ ।
తన్మంత్రస్మరణేనైవ నిఃశేషం ప్రవిలీయతే ॥ ॥ 23 ॥

అవస్థా త్రితయేష్వేవం మూలబంధమంత్రం చ యత్ ।
తత్తన్మంత్రోపదేశేన సర్వమేతత్ప్రణశ్యతి ॥ ॥ 24 ॥

ఆబ్రహ్మబీజదోషాశ్చ నియమాతిక్రమోద్భవాః ।
స్త్రీణాం చ పురుషాణాం చ మంత్రేణానేన నాశితాః ॥ ॥ 25 ॥

యేషు యేష్వపి దేశేషు రామభద్ర ఉపాస్యతే ।
దుర్భిక్షాది భయం తేషు న భవేత్తు కదాచన ॥ ॥ 26 ॥

శాంతః ప్రసన్నవదనో హ్యక్రోధో భక్తవత్సలః ।
అనేన సదృశో మంత్రో జగత్స్వపి న విద్యతే ॥ ॥ 27 ॥

సమ్యగారాధితో రామః ప్రసీదత్యేవ సత్వరం ।
దదాత్యాయుష్యమైశ్వర్యమంతే విష్ణుపదం చ యత్ ॥ ॥ 28 ॥

**తదేతదృచాభ్యుక్తం**

ఋచో అక్షరే పరమే వ్యోమన్యస్మిందేవా అధి విశ్వే నిషేదుః ।
యస్తన్న వేద కిమృచా కరిష్యతి య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే ।
తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః ।
దివీవ చక్షురాతతం । తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే ।
విష్ణోర్యత్పరమం పదం । ఓం సత్యమిత ॥ ॥ 6 ॥

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ॥
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి రామోత్తరతాపిన్యుపనిషత్సమాప్తః**